నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 18, ఏప్రిల్ 2024 పేజీలు: 04

## మండుటెండలో మహిళ దీక్ష

- అత్తమామల వేధింపులే కారణం..
- భర్త చనిపోయి నెల దాటకముందే నరకం..
- అర్ధరాత్రి గొంతుపై దిండుపెట్టి చంపే ప్రయత్నం..
- బాధిత మహిళ ఆరోపణ

వివరాలు 03లో..



# కల్యాణం.. కమనీయం..

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత

## రాములోరి శోభాయాత్రలో పాల్గొన్న నివేదిత, టీఎన్.శ్రీనివాస్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో రెండో వార్డులోని, శ్రీ రాములవారి శోభాయాత్రను, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస్ తో కలిసి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత శోభా యాత్రలో పాల్గొన్నారు. బుధవారం శ్రీరామ నవమి వేడుకలు కమనీయంగా జరిగాయి. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న వివిధ దేవాలయాలలో రాములవారి కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. సీతారాములను దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. దశరథ రాముడి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాల ని నివేదిత సాయన్న ఆకాంక్షించారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, లోక్ నాథ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస్, పలు వార్డుల బీఆర్ఎస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నేతలు, ఉద్యమకారులు, సాయన్న అభిమానులు, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో రాముల వారి కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు.





# నేటి నుంచి నామినేషన్ షురూ..

- ప్రతి ఒక్కరు ఎన్నికలకు సహకరించాలి
- వృద్ధులకు ప్రత్యేకంగా ఓటు హక్కు కల్పిస్తాం
- కంటోన్మెంట్ బోర్డు సిఈఓ ఎన్నికల అధికారి మధుకర్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఉప ఎన్నికల షెడ్యూల్ను ఎన్నికల అధికారి కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్ వెల్లడించారు. తన కార్యాలయంలో మీడియాకు వివరాలను వివరించారు. 18 తారీకు నుంచి నోటిఫికేషన్ నామినేషన్లో దాఖలు చేసినందుకు 25వ తేదీ వరకు గడువు ఉందని, 26వ తేదీ నామినేషన్ విత్ డ్రా చేసుకునేందుకు 29వ తేదీ. 13వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు 4తేదీ జూలై నెల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని ఉంటుందని, రిటర్నింగ్ ఆఫీసర్గా మధుకర్ నాయక్, ఏ.ఆర్.ఓ ఆఫీసర్ ఆర్.ఎస్ చంద్రావతి, ఏ.ఆర్.ఓ, డి.ఏ.ఓ గా పాల్ సింగ్, ఏ.ఆర్.ఓ గా హెల్త్ సూపరిండెంట్ దేవేందర్, తాహాసిల్దార్ అశోక్ కుమార్ కొనసాగుతారని వివరించారు. మొత్తం నియోజకవర్గంలో రెండు లక్షల 51 వేల 3 70 ఓట్లు ఉన్నాయని అందులో పురుషులు లక్ష 25 వేల 735 మంది స్త్రీలు లక్ష 25 వేల 627 మంది వివరన మొత్తం నియోజకవర్గంలో 232 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయని, 113 సెంట్రల్ లో ఏర్పాటు చేశామని అత్యధికంగా హొటల్లో పోలింగ్ స్టేషన్ నెంబర్ 231 లో 1567 ఓట్లు నమోదు శాతం ఉంటుందని, అత్యధికంగా తక్కువగా 166 పోలింగ్ స్టేషన్ లో 529 ఓటర్లు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు ప్రకటించారు. వృద్ధులకు వికలాంగులకు ఓట్లు వేసేందుకు ప్రత్యేక ఏర్పాటు చేశామని సజావుగా నిబంధనలకు లోబడి ఎన్నికలు సజావుగా జరిగేలా అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## రాజకీయ లబ్ది కోసమే ఎన్నికల బాండ్లు

**– బిజెపి తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం**

**నేటి ఫోకస్ న్యూస్, హన్మకొండ-ఏప్రిల్17:**

రాజకీయ లబ్ది కోసం క్రిబ్ కో క్రింద నల్లధనాన్ని వేల కోట్ల రూపాయల విరాళాలు సేకరించి రాజకీయం చేస్తున్నారని బీజేపీపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. రాజకీయ పార్టీలు బాండ్ల రూపంలో విరాళాలు సేకరించవచ్చని మోదీ స్వయంగా చెప్పారన్నారు. నల్ల ధనాన్ని మోదీ.. ఏ విధంగా ప్రోత్సహిస్తున్నాడో అర్థం చేసుకోవచ్చునని ఆయన అన్నారు. బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఎల్కతుర్తి మండలం పెంచికల్ పేట గ్రామంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపారు. రాముడి లాంటి పాలన దక్షత ప్రభుత్వానికి ఇవ్వాలని కోరుకున్నట్లు చెప్పారు. అనంతరం బీజేపీ పార్టీ వేల కోట్ల రూపాయల బాండ్లు తీసుకున్నారని విమర్శించారు. శరత్ చంద్ర రెడ్డి అనే వ్యక్తి రూ.500 కోట్ల విరాళాలు ఇవ్వడంతో లిక్కర్ కేసులో ఆయనకు బెయిల్ వచ్చిందని మంత్రి పొన్నం అన్నారు. మరొక వ్యక్తి రూ.100 కోట్లు ఇచ్చిందని.. అంటే ఆయనకు కాంట్రాక్టు వచ్చిందని చెప్పారు. ఈ విధంగా బీజేపీ వేల కోట్ల రూపాయలు రాజకీయ లబ్ది కోసం విరాళాలు సేకరించిందన్నారు.దీనిపై సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసి బాగోతం బయటపెట్టింద న్నారు. నల్లడబ్బు వున్నోడిపై చర్య తీసుకోవాల్సింది పోయి.. బాండ్ల రూపంలో విరాళాలు సేకరిస్తారా?.. నల్లడబ్బు మీ దగ్గరికి వస్తే తెల్లగా అవుతుందా అని ప్రశ్నించారు. ఉత్తర భారతంలో బీజేపీ గ్రాఫ్ పడిపోయిందని.. లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని చెప్పారు. రాష్ట్రంలో రాముడి దయతోనే సుపరిపాలన అందిస్తామని మంత్రి పొన్నం తెలిపారు.

## రాష్ట్రమంతటా సాధారణ వర్షపాతం

**.– మంచి వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ**

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్17:**

రానున్న వానాకాలంలో రాష్ట్రమంతటా సాధారణ వర్షపాతం మించి అధిక వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. ముఖ్యంగా తూర్పు తెలంగాణ జిల్లాలైన ఉమ్మడి ఖమ్మం, ములుగు, భూపాలపల్లి, వరంగల్, హనుమకొండతో పాటు నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లోని కొంత భాగంలో అధిక వర్షపాతం నమోదవుతుందని తెలిపింది. ఈ మేరకు జూన్– సెప్టెంబరు నెలల మధ్య వర్షాల ప్రభావంపై హైదరాబాద్ వాతావరణ శాఖ నివేదిక విడుదల చేసింది. 'ఎల్ నినో' పరిస్థితులు జూన్ నాటికి పూర్తిగా బలహీనపడతాయి. లానినా పరిస్థితులు జులైలో పుంజుకుంటాయి. నైరుతి రుతుపవనాలు జూన్ 8, 11వ తేదీల మధ్య రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయని భావిస్తున్నాం. ఆ వెంటనే వానలు ప్రారంభమై జులైలో భారీ వర్షాలు నమోదవుతాయి. ఆగస్టులో సాధారణ రీతిలో కొనసాగుతూ.. తిరిగి సెప్టెంబరులో అధికంగా కురుస్తాయి' అని నివేదికలో పేర్కొంది. గతేడాది రుతుపవనాల రాక ఆలస్యం కావడం, లెక్కకు మించి వానల విరామ కాలాలు నమోదవడంతో సాగుకు విఘాతం కలిగింది. ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు నిండుకుని క్షామ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ దఫా మాత్రం అలా ఉండదని వాతావరణశాఖ నిపుణులు సూచిస్తున్నారు.

# నిజామాబాద్‌లో వేడెక్కిన రాజకీయం

- పోటాపోటీగా ముగ్గురు అభ్యర్థుల ప్రచారం
- 19న నామినేషన్ వేయనున్న అర్వింద్
- 22న జీవన్ రెడ్డి నామినేషన్..




**నేటి ఫోకస్ న్యూస్, నిజామాబాద్-ఏప్రిల్17:**

**లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్** ఈ నెల 18న విడుదల కానుండడంతో నిజామాబాద్ పరిధిలో రాజకీయం వేడెక్కింది. ఎన్నికల తేదీ సమీపిస్తున్న కొద్దీ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. అభ్యర్థులు ప్రత్యర్థులపై ఘాటైన విమర్శలు చేస్తున్నారు. ప్రత్యర్థి పార్టీ విధానాలను ప్రశ్నిస్తూ సవాళ్లు విసురుతున్నారు. ఇందుకు పార్టీ సమావేశాలే కాకుండా విలేకర్ల సమావేశాలు, ప్రసార మాధ్యమాల్లో ఇంటర్వ్యూలను వేదికగా చేసుకుంటున్నారు. సామాజిక మాధ్యమాల్లోనూ ప్రత్యర్థుల వైఫల్యాలు, తమకు అవకాశం ఇస్తే ఏం చేస్తామనే విషయాలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మూడు పార్టీలు వ్యూహాత్మకం గా ప్రచారం సాగిస్తున్నాయి. ప్రధానంగా పార్టీ శ్రేణులను సమాయత్తం చేయటంపైనే దృష్టిసారించాయి. ఇకపై జనంలోకి వెళ్లే విధంగా ప్రచార కార్యాచరణ అమలు చేయనున్నాయి. ఇందుకోసం పార్టీలు పార్లమెంటు నియోజకవర్గంలోని అసెంబ్లీ సెగ్మెంట్లకు సమన్వయ కమిటీలను వేస్తున్నాయి. ఆయా కమిటీలు మండలాల వారీగా ఉన్న కమిటీలతో సమన్వయం చేసుకుంటూ ప్రచార పర్వాన్ని ఉధృతం చేయనున్నట్లు తెలుస్తోంది. నామపత్రాల దాఖలు తర్వాత ప్రచార సామగ్రి మండలాల వారీగా పంపిణీ చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. బిజెపి నుంచి ప్రస్తుత ఎంపి ధర్మపురి అర్వింద్, కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ నుంచి బాజిరెడ్డి గోవర్థన్ పోటీలో ఉన్నారు. నోటిఫికేషన్ విడుదలతో గురువారం నుంచే నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రారంభమవుతుంది. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మూడు ప్రధాన పార్టీల తరఫున బరిలోకి దిగుతున్న అభ్యర్థులు ఇప్పటికే ఓట్ల సమరానికి సన్నద్ధమయ్యారు. నిత్యం పార్టీ శ్రేణులతో సమావేశమవుతూ అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నారు. భాజపా, భారాస అభ్యర్థులు 19వ తేదీన, కాంగ్రెస్ అభ్యర్థి 22న నామినేషన్ దాఖలు చేసేందుకు నిర్ణయించుకున్నారు. ఇందుకు ఆయా పార్టీల నాయకత్వం ఏర్పాట్లు చేస్తోంది. భాజపా అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ఈ నెల 19న పేరు, బలం ఆధారంగా నామినేషన్ దాఖలు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం సాదాసీదాగా ఉండనుంది. ఈ నెల 25న మరోమారు ర్యాలీగా వెళ్లి నామపత్రాలు దాఖలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఆ రోజు ర్యాలీ, సభ ఉండనుందని సమాచారం. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని సమాచారం. భారాస అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కూడా 19వ తేదీనే నామినేషన్ దాఖలు చేయనున్నారు. భారాస నేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు హాజరవుతారని చెబుతున్నారు. 22న కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డి నామినేషన్ వేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ పెద్దలు హాజరవుతారని తెలుస్తోంది. పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో రెండు బహిరంగ సభలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇందులో ఒకటి అభ్యర్థి నామినేషన్ రోజునే నిజామాబాద్ నగరంలో నిర్వహించాలనే ఆలోచన జిల్లా పార్టీ చేస్తోంది. ఆ రోజు వీలుకాకుంటే సభ తేదీ మారే అవకాశం ఉంది.

## వేములవాడలో వైభవంగా కళ్యాణోత్సవం



**నేటి ఫోకస్ న్యూస్, వేములవాడ-ఏప్రిల్17:**

వేములవాడ రాజన్న సన్నిధిలో శ్రీ సీతా రాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 11:59 ని అభిజిత్ సుముహూర్తమున స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. ఇందుకోసం భారీగా ఏర్పాట్లు చేశారు. ఆలయ చైర్మన్ గెస్ట్ హౌస్ ఎదురుగా కళ్యాణ వేదికను అధికారులు సిద్ధం చేశారు. ఉదయం 9 గంటలకు స్వామివారి ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. సాయంత్రం స్వామివారి రథోత్సవ కార్యక్రమం జరుగనుంది. కళ్యాణంలో హిజ్రాలు, జోగినిలు, శివపార్వతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నేడు ఆలయంలో కోడె మొక్కు మినహా అన్ని పూజలను రద్దు చేసినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

# రోడ్డు ప్రమాదంలో బి.ఆర్.ఎస్ పార్టీ నల్లగొండ పట్టణ కార్యదర్శి మృతి



నల్లగొండ (నేటి ఫోకస్ న్యూస్) ఏప్రిల్ : 17 ప్రముఖ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుడు. నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ముఖ్య అనుచరుడు పట్టణ పార్టీ కార్యదర్శి సంధినేని జనార్ద రావు రోడ్డు ప్రమాదంలో మరణించారు. బైక్ పై టూ టౌన్ లోకి వస్తున్న ఆయనను వేగంగా వచ్చిన కారు బలంగా ఢీ కొట్టింది. దీంతో బైక్ పైనుంచి ఎగిరి రోడ్డు అవతలి వైపు పడిపోయిన జనార్దన్ రావు తలకి బలమైన గాయాలు కావడంతో స్పాట్ లోనే ప్రాణాలు విడిచారు. ఈ ప్రమాదం రిక్షా పుల్లర్స్ కాలనీ సమీపంలో జరిగింది. మృత్యుడు నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ముఖ్య అనుచరుడు కావడం వలన ఈ హఠాత్మరణంతో పార్టీ శ్రేణులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

# శ్రీ సీతారాముల కళ్యాణం చూద్దాం రారండి



ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం హనుమాన్ నగర్ లో నీ శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం వరలక్ష్మి ప్రవీణ్ కుమార్ రత్నాకర్ రెడ్డి మంజుల వీరన్న రవి హనుమంత్ రెడ్డి రత్నాకర్ రమేష్ నాగేష్ దంపతుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఈ కళ్యాణం లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు అనంతరం భక్తులకు మహా అన్నప్రసాద వితరణ కళ్యాణం జరిపిన దంపతులు మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో మహా అన్నదానం వితరణ చేయడం జరిగింది



# శ్రీ సీతారాముల కళ్యాణం చూద్దాం రారండి







మిర్యాలగూడ నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 17 : శ్రీ రామ నవమి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీ నందు గల రామాలయంలో నిర్వహించిన శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం లో సతీసమేతంగా పాల్గొన్న నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గౌ,, శ్రీ కుందూరు రఘువీర్ రెడ్డి దంపతులు మరియు మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా పలు చోట్ల నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాలలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్, కాంగ్రెస్ నాయకులు మరియు భక్తులు, బి.యల్.అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# భగభగ మండే ఎండలో నడి రోడ్డుపై మహిళా దీక్ష

**అత్తమామల వేధింపులు తాళలేక అంటున్న కోడలు**

**భర్త చనిపోయి నెలరోజులు దాటకముందే నరకం చూపిస్తున్నారని కోడలు ఆవేదన**

**అర్ధరాత్రి సమయంలో గొంతు పై దిండు పెట్టి చంపే ప్రయత్నం చేస్తున్నారని**

**ఘటన స్థలాన్ని చేరుకున్న పోలీసులు**

**తమ తల్లిదండ్రులు వచ్చేవరకు రోడ్డుపై ఉంటానంటున్న బాధిత మహిళ**

**స్టేషన్ బోనకల్లు గ్రామంలో బోస్ బొమ్మ సెంటర్ వద్ద ఘటన**



(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఏప్రిల్ 17: తన భర్త చనిపోయి నెల రోజుల గడవక ముందే అత్తింటి వేధింపులు తాళలేక మండుటెండలో మంగళవారము వారి ఇంటి ముందే కూర్చొని తనకు న్యాయం చేయాలంటు సుమారు రెండు గంటల పాటు ఎండలో కూర్చున్న ఘటన పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో చోటచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రంలోని బోస్ బొమ్మ సెంటర్ లో కూల్ డ్రింక్స్ వ్యాపారం చేసుకుంటు బండి యాకోబు నివాసం ఉంటున్నాడు.యాకోబుకు ముగ్గురు కుమారులు సంతానం ఉన్నారు.అతని రెండవ కుమారుడు బండి సురేశ్ ఇటీవలే రైలు ప్రమాదంలో అనుమానాస్పదంగా మృతి కూడా చెందడం జరిగింది.ఇదిలా ఉండగా తన భర్త కర్మ జరిగిన తరువాత నుంచి అత్తింటి వేధింపులు తాళలేక పోతున్నానని బండి రచన కన్నీటి పర్యంతమైంది.ఖమ్మం పట్టణానికి చెందిన కిల్లా సుబ్రమణ్యం కుమార్తె బండి రచన ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని హార్టికల్చర్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తుంది.ఆమెకు యాకోబు రెండవ కుమారుడు సురేశ్ తో ఫిబ్రవరి 23న,2022 వ సంవత్సరంలో వివాహం జరిగింది.వారి వివాహం అనంతరం కొన్ని రోజుల వరకు అన్యోన్యంగా ఉంటూ వచ్చారు.కొన్ని నెలల తరువాత అత్తమామలు బండి యాకోబు,విజయకుమారి,బావ చిరంజీవి,తోటి కోడలు క్రిష్ణ ప్రియాంకల జోక్యంతో వారి కుటుంబంలో కలహాలు చెలరేగాయి.రచనది తమ మతం కాదంటూ అనేక విధాల వేధించే వారిని వాపోయింది.తన యొక్క అత్తమామలు, బావ,తోటి కోడల నుంచి తనకు ప్రాణహాని ఉందంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో వారిపై ఫిర్యాదు చేయడం జరిగింది.తన భర్త బ్రతికి ఉండగా అతనికి,వారి సోదరుడికి మధ్య ఆర్థికపరమైన లావాదేవీలు విషయంలో వివాదాలు జరిగేవని తెలిపింది.తన సూరిటీతో సుమారు వివిధ బ్యాంకుల్లో 35 లక్షల రూపాయల మేర లోన్లు తీసుకొని వ్యాపారానికి ఉపయోగించారని తెలిపింది.తన భర్త మరణ అనంతరం అత్తమామలు తనని డ్యూటీకి వెళ్ళు సమయంలో తన హ్యాండ్ బ్యాగు,బెడ్ రూమ్ లోకి వచ్చి నా కుమారుడి యొక్క లాప్ టాప్,ఛార్జర్ కనిపించడం లేదు నీవే దొంగిలించావు అంటూ తనని ప్రతీ రోజు వేధిస్తూ తనపై దొంగతనం నెపం మోపుతున్నారని తెలిపింది.తాను ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో తన తోటి కోడలు బండి కృష్ణ ప్రియాంక,అత్త విజయ్ కుమారి కలిసి తన మొహంపై దిండుతో నొక్కి చంపే ప్రయత్నం చేసినట్లు ఆమె తెలిపింది.తన భర్త చనిపోయిన దగ్గర నుంచి నా కుమారుడు నిన్ను చేసుకోవడం వల్లే చనిపోయాడంటూ అత్తమామలు ప్రతిరోజు మానసికంగా వేధించే వారిని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది.తన కుటుంబ సభ్యులు ఎవరైనా ఇంటికి వచ్చిన వారి యొక్క బ్యాగులు చెక్ చేసిన తరువాతే వారిని లోనికి అనుమతించే వారని ఆమె తెలిపింది.తన భర్త కూడ తాను డ్యూటీ కి వెళ్లాలంటే తనతో పాటు అతను వచ్చేవాడని ఒకవేళ అతను రాని సమయంలో నేను డ్యూటీకి వెళ్లే సమయంలో అతనికి గూగుల్ లొకేషన్స్ తో ఫోటోలు పెట్టమనే వాడని కూడ తెలిపింది.సురేశ్ ఖమ్మం పట్టణంలోని ముస్తఫా నగర్ నందు ల్యూమినస్ బ్యాటరీ షాప్ నడిపిస్తూ ఉండేవాడని ఆమె తెలిపింది.అత్తింటి వేధింపులు తాళలేక తాను రోడ్డుపై వచ్చి కూర్చున్నట్లు ఆమె తెలిపింది.తనని చంపితే తన ద్వారా తీసుకున్న 35 లక్షల రూపాయల లోన్ అమౌంట్ మాఫీ అవుతుందనే ఎత్తుగడ వేసి తనని చంపే ప్రయత్నం చేస్తున్నారని తెలిపింది.ఏమీ జరిగిందో ఏమో కానీ తన భర్త సురేశ్ ట్రైన్ ప్రమాదంలో దుర్మరణం చెందడం పట్ల తనకు అనుమానం ఉందని,అతను చివరిగా ఎవరితో ఫోన్ మాట్లాడాడో ఫోన్ కాల్ లిస్ట్,రికార్డ్ బయట పెట్టాలని,అలాగే తన అత్తమామలు,బావ చిరంజీవి,తోటి కోడలు క్రిష్ణ ప్రియాంక నుంచి తనకు ప్రాణ హాని ఉందంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు రచన తెలిపింది.తన బిడ్డ నడి రోడ్డుపై మండుటెండలో ఉండటం చూసిన తండ్రి సుబ్రమణ్యం,ఆమె తల్లి,సోదరిలు చూసి కన్నీటి పర్యంతమైయ్యారు.సుఖంగా బ్రతుకుతుందని అత్తింటికి పంపిస్తే ఇక్కడ పడే నరకయాతన ఇన్ని రోజులు తన బిడ్డ ఏ నాడూ తమకి చెప్పలేదని వాపోతున్నారు.తమ బిడ్డకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని తెలిపారు.

# సాయిబాబా దేవాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు





దేవాలయానికి లిఫ్ట్ ఏర్పాటు చేయుటకు భద్రారెడ్డి హామీ

**వాసవి చారిటబుల్ ట్రస్ట్ 50 కుటుంబాలు కళ్యాణంలో పాల్గొన్నారు**

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** కంటోన్మెంట్ నియోజకవర్గం న్యూ బోయిన్ పల్లి జయ నగర్ లోని సాయిబాబా దేవస్థానంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివ సాయిరాం దేవస్థానం ట్రస్ట్ మరియు వాసవి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణతో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తనయుడు భద్రారెడ్డి దంపతులు మరియు ఆలయ కమిటీతో పాటుగా 50 కుటుంబాల దంపతులు స్వామివారి కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఎలకంటి పూర్ణచందర్ గుప్తా, భద్రారెడ్డి మాట్లాడుతూ.. అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. గత 20 సంవత్సరాల నుండి శ్రీరామనవమి వేడుకలను ఈ ఆలయంలో ఘనంగా నిర్వహిస్తానారని తెలిపారు. సీతారాముల వారు అందర్నీ చల్లగా చూడాలని వారు కోరారు. దేవాలయము ఎత్తుపై ఉన్నందున వృద్ధులకు మెట్లు ఎక్కడంలో ఇబ్బందిగా ఉందని ఆలయ కమిటీ సభ్యులు కోరగా, వెంటనే స్పందించిన భద్రారెడ్డి తొందరలోనే లిఫ్ట్





ను ఏర్పాటు చేయిస్తానని కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. అనంతరం భద్రారెడ్డి దంపతులకు ఆలయ పండితులు ఆశీర్వచనాలు అందించి, వారిని ఘనంగా సన్మానించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు టింక్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ ఎలకంటి పూర్ణచందర్, వైస్ చైర్మన్ డాక్టర్ భాస్కర్ బాబా, కోశాధికారి గేవర్ చంద్ ప్రజాపతి, కైలాష్ విదేశం, గందె వెంకటరమణ, డి.వి.ఎస్ శర్మ, జక్కుల రామ్ రెడ్డి, పోకల సురేష్, స్థానిక ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం



**అచ్చంపేట నియోజకవర్గ (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ ఏప్రిల్ 17 :** సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అచ్చంపేట మండలంలోని రంగాపూర్.దర్గాతాండ గ్రామాలలోని రామాలయం స్థలంలో యువకులు శ్రీను. రాజు. అనిల్. రమేష్. నాగేష్. తిరుపతయ్య. శంకర్. పండు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఉమామహేశ్వర దేవస్థాన ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రి రాముల వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు ఐదు వందల సంవత్సరాల తర్వాత అయోధ్యలో రాముడు కొలువు తీరిన చరిత్ర తెలుసుకున్న గ్రామ యువకులు గ్రామంలో మొదటి సారిగా కళ్యాణ మహోత్సవాని నిర్వహించారు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై రాముల వారి కళ్యాణాని తిలకించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లు లోక్య నాయక్. లచ్చు నాయక్. ఇదమయ్య. భీముడు. తులసిరాం. నిఖిల్ దామోదర్. దశరథం. సురేష్. కృష్ణ. తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



**రాములవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్ దంపతులు**

**దేవాలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి: జంపన ప్రతాప్**

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ వార్డు బస్తీలలో శ్రీ రామ నవమి సందర్భంగా, వివిధ ఆలయాలలో వేదమంత్రోచ్ఛారణల మధ్య సీతారాముల కళ్యాణం కన్నులపండువగా జరిగింది. నియోజకవర్గంలో వివిధ ఆలయాలలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంపన ప్రతాప్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మరి అదేవిధంగా కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని ఆరో వార్డు నందమూరి నగర్, భారత్ అవెన్యూ, సీతారామపురం, మహాత్మా నగర్, తిరుమల ఎన్ క్లైవ్ లో 6వ వార్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్, విద్యావతి యాదవ్ లు సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు.



ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జంపన ప్రతాప్, పాండు యాదవ్ దంపతులను ఘనంగా శాలువాలతో సన్మానించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆలయాల కమిటీ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**రాముల వారి కళ్యాణం లో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు..**

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** కంటోన్మెంట్ ఎనిమిదో వార్డు పరిధిలోని బొల్లారం గౌటన్ బజార్, రీశాలా బజార్ లోని కుటియా ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ... శ్రీరామనవమి సందర్భంగా ప్రతి ఏడాది కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామనీ పేర్కొన్నారు. అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ఈ కళ్యాణ వేడుకలకు భక్తులు తండోపతండాలుగా వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తారని తెలిపారు. సుమారు వందల ఏలనాటి ఈ ఆలయానికి ఎంతో ప్రతిష్ట ఉందని వారు తెలిపారు. ఈవో మహేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు బాబుసుందర్ రావు, రీసాల బజార్ కుటియా దేవాలయం కమిటీ అధ్యక్షులు విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు హరిబాబు, ప్రధాన కార్యదర్శి కే.జీ రాజు, కమిటీ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

